PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — సోమవారం — 11-1-1982 — సంపుటం 68 — సంచిక : 279—పుటలు : 8 — వెల : 50 పైసలు — HYDERABAD

ఆంధ్రపత్రిక
చందా రేట్లు

	మామూలుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
ఒక నెలకు	15-40	—
మూడు నెలలకు	46-20	48-35
ఆరు నెలలకు	92-40	96-70
ఒక సంవత్సరానికి	184-80	193-40

DAYAL INK
దయాల్ ఇంక్
BEST FOR ANY QUALITY PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA-4, (A.P.)

సిటీ పోలీస్ కస్టడీలో వ్యక్తి మృతిపై ప్రజల ఆగ్రహం: ఆరుగురు పోలీసు ఉద్యోగుల సస్పెన్షన్

హైదరాబాదు, జనవరి 10:

నరసింహ అనే ఒక వ్యక్తి నేరస్థుడు నగరంలో పోలీసు కస్టడీలో మరణించిన సందర్భంగా మారేడ్‌పల్లి పోలీసు స్టేషన్‌కు చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్‌నూ, అయిదుగురు కానిస్టేబుల్స్‌నూ సస్పెండ్ చేశారు.

నరసింహాను శనివారంనాడు మారేడుపల్లి పోలీసులు అంటు చేశారు. అతను రవుడీ అని, ఇప్పటికి ఎనిమిదిసార్లు అతనికి శిక్షలు పడ్డాయని, మూడు దొంగతనం కేసులలో నేరం నిరూపణ అయినట్టు కేసులో నిందితుడని పోలీసులు చెప్పారు.

ఆదివారం రాత్రి గుండెల్లో నొప్పిగా వున్నదని నరసింహ చెప్పడంతో అతన్ని గాంధీ ఆస్పత్రికి తీసుకువెళ్లారని, అతను చనిపోయినట్టు డ్యూటీ ఆఫీసరు తెల్పారు జాబును తెలియజేశారని సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ టి. పున్నయ్య చెప్పారు.

అంటే లాక్‌అప్‌లో పోలీసులు కొట్టిన తెల్పు వల్లనే నరసింహ మరణించాడని స్పష్టం అయినట్లేనా? నరసింహ మరణించిన వార్త తెలుగునేనమారేడ్‌పల్లి పోలీసుస్టేషన్‌ముందు జరుగుతున్నకొద్దీ ఉద్రిక్తత పెరిగింది. కొందరు రాళ్లు విసిరారు.

మేజిస్ట్రేట్ విచారణ: 5 వేలు ఎక్స్‌గ్రేషియా

నరసింహ మృతికి దారి తీసిన పరిస్థితులపై విచారణ జరపవలసిందిగా ఒక మేజిస్ట్రేట్‌నుకోరారని, అయిదుగురు పోలీసు సిబ్బందిపై నేరపూర్వక నిర్లక్ష్యానికి కేసులు నమోదు చేయడానికి ఒక సెల్ కానిస్టేబుల్‌నూ, అయిదుగురు కానిస్టేబుల్‌లనూ సస్పెండ్ చేశామని శ్రీ పున్నయ్య వివరించారు.

నరసింహ కుటుంబానికి అయిదు వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియాగా ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య బుధవారం సాయంత్రం ప్రకటించారు.

హిందుస్తాన్ సమాచార్ ఇలా తెలియజేస్తున్నది.

పోలీసు కస్టడీలో శ్రీ నరసింహ అనే పరిణుడు మరణించాడని, అతని మరణానికి మారేడ్‌పల్లి పోలీసు స్టేషనుకు చెందిన ఐదుగురు పోలీసుల దౌరణమే కారణమని కొట్టబట్టి వారిని సస్పెండ్ చేసి, ఈ విషయంలో న్యాయవిచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువజనార్పాలకు చెందిన నాయకులు డిమాండ్ చేశారు.

నరసింహ నగరంలోని ఒక కార్ఖానాలో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడని, లక్ష్మీ నగర్‌లో అతను నివసిస్తున్నాడని, నిన్న మధ్యాహ్నం 5 గురు పోలీసులు అతని ఇంటికి వచ్చి అతని కొడుకును తండ్రి నురించి ప్రశ్నించి కొట్టారని, ఆతరువాత నరసింహను కార్ఖానా నుండి ఇంటికి దారి పొడవునా కొడుతూ దిబ్బలూ ఇంటికి పట్టుకెళ్లారని, ఇంట దగ్గర నుండి స్టేషన్ టూబులు మెడకు చుట్టి లాగుకొంటూ పోలీసు స్టేషనుకు తీసుకెళ్లారని దారిలో నరసింహ మూర్ఛపోయినా అతనిని అలాగే పోలీసు స్టేషనుకు తీసుకెళ్లారని వారు ఆరోపించారు.

నరసింహను పోలీసు స్టేషనులో గూడ తీవ్రంగా కొట్టారని, అతని ముక్కు నుండి నోటి నుండి కూడా రక్తం కారిందని, అట్టి ప్రమాదకర పరిస్థితిలో అతనిని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా అతను చనిపోయాడని ఈ వార్తను ఉదయం ఒక పోలీసు అధికారి ఇంటికి వచ్చి చెప్పారని కూడా వారు తెలిపారు.

నిన్న నరసింహను పోలీసులు తీసుకెడుతుంటే అడ్డుపడినవారిపై పోలీసులు ఇష్టమొచ్చినట్లు బండబూతులు తిట్టారని, నరసింహ తల్లిని నగ్నంగా చేసి కొడుతూంటే కూడా వారు చెప్పారు.

ఈ సంఘటనపై సస్పెండ్ చేయాలని న్యాయవిచారణ జరపాలని కోరుతూ లక్షమంది పోలీసుస్టేషనులు వచ్చి మొర పెట్టుకుంటుంటే వారి పైన లాఠీచార్జీ చేయడాన్ని శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ సి. లోకోకుమార్, శ్రీ సత్యనారాయణ, శ్రీ పాలు మంతరావు, శ్రీ నవల్‌కిశోర్‌లు తీవ్రంగా ఖండించారు.

ఈ నలుగురు పోలీసులపై సస్పెండ్ చేయాలని న్యాయవిచారణ జరపాలని రాయు డి. సి. పి. ని కోరితే అతనిపై మరణానికి పోలీసుల బాధ్యత లేదని, వారిని సస్పెండ్ చేయడం జరగదని ఆయన చెప్పారని, కాని శ్రీ నరసింహ తిరిగి పోలీసులు అతనిని ఇంటికి తీసుకొచ్చారని, అక్కడ దాదాపు 5 వేలమంది ప్రజలు పోలీసులను సస్పెండ్ చేస్తేనే గాని శవాన్ని కుటుంబానికి అప్పగించేది లేదని, స్పెషల్ బ్రాంచి డి. సి. పి. శ్రీ మల్లేశ్, అడిషనల్ డి. సి. పి. శ్రీ వి. ఎస్. ఎస్. మూర్తి మరణించిన శ్రీ నరసింహ కుటుంబానికి 5 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినా ఆ కుటుంబం వారు, పోలీసులను సస్పెండ్ చేస్తేగాని ఏ ఎక్స్‌గ్రేషియాలు మాకు వద్దని ఖచ్చితంగా చెప్పారని కూడా వారు వివరించారు.

నరసింహ ఒక దొంగ అనీ, దొంగ సారా వ్యాపారం చేస్తుడని అందుకే అతనిని లక్ష్యం చేసుకుని రాత్రి ఒంటిగంటకు ప్రాంతంలో అతను కనపడగానే పట్టుకుని తీసుకెళ్లి అతని మరణానికి పోలీసుల బాధ్యత లేదని ఈ విధంగా పోలీసులు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ నలుగురు పోలీసులను సస్పెండ్ చేయాలని న్యాయవిచారణ జరపాలని రాయు డి. సి. పి. ని కోరితే అతనిపై మరణానికి పోలీసుల బాధ్యత లేదని, వారిని సస్పెండ్ చేయడం జరగదని ఆయన చెప్పారని, కాని శ్రీ నరసింహ తిరిగి పోలీసులు అతనిని ఇంటికి తీసుకొచ్చారని, అక్కడ దాదాపు 5 వేలమంది ప్రజలు పోలీసులను సస్పెండ్ చేస్తేనే గాని శవాన్ని కుటుంబానికి అప్పగించేది లేదని, స్పెషల్ బ్రాంచి డి. సి. పి. శ్రీ మల్లేశ్, అడిషనల్ డి. సి. పి. శ్రీ వి. ఎస్. ఎస్. మూర్తి మరణించిన శ్రీ నరసింహ కుటుంబానికి 5 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినా ఆ కుటుంబం వారు, పోలీసులను సస్పెండ్ చేస్తేగాని ఏ ఎక్స్‌గ్రేషియాలు మాకు వద్దని ఖచ్చితంగా చెప్పారని కూడా వారు వివరించారు.

నరసింహ ఒక దొంగ అనీ, దొంగ సారా వ్యాపారం చేస్తుడని అందుకే అతనిని లక్ష్యం చేసుకుని రాత్రి ఒంటిగంటకు ప్రాంతంలో అతను కనపడగానే పట్టుకుని తీసుకెళ్లి అతని మరణానికి పోలీసుల బాధ్యత లేదని ఈ విధంగా పోలీసులు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఇంతవరకు జరిగిన మాటా తగాదాలు రాష్ట్రప్రభుత్వం శీఘ్ర ప్రత్యేక బారీ [illegible] అని అలా చేయకపోతే హైకోర్టు [illegible] న్యాయమూర్తి అధ్యక్షతన కమిటీ నొకదాన్ని ఏర్పాటు చేసి వి. జి. పి. ధర్యాప్తు జరపి నిస్తుందని ఆయన తెలిపారు.

ఇటీవల లతీఫుర్, వైజీపురాలలో జరుపురు విద్యార్థులను పట్టి చేసిన వారు బందిపోటు దొంగలలో మాటా తగాదాలో తాము పరిశీలించామని అయితే [illegible]

కలైడోస్కోప్

మీ నియోజకవర్గానికి వారసుడు పుట్టాడు!

సరిహద్దు సమస్యపై నెలాఖరున ఢిల్లీలో భారత్-చైనా చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 10 :

సరిహద్దు సమస్యపై భారత్ చైనాల ప్రతినిధుల ఈ నెలాఖరున తిరిగి చర్చలు జరుపనున్నట్లు తెలుస్తున్నది. క్రిందట నెల బీజింగ్‌లో జరిగిన మొదటి విడత చర్చల వలెనే రెండవ విడత చర్చలు కూడ సీనియర్ అధికారుల స్థాయిలో జరుగగలవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది. రెండవ విడత చర్చలు ఢిల్లీలో జరుగగలవు.

బీజింగ్ చర్చలలో చైనా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన వైస్ మినిస్టర్ —లాంగ్‌హ్వా ఢిల్లీ చర్చలలో కూడ చైనా బృందానికి నాయకత్వం వహించగలరని అనుకుంటున్నారు. బీజింగ్ చర్చల్లో భారత బృందానికి విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎన్. గోపాలస్వామి నాయకత్వం వహించారు. ఆయన త్వరలో ఒక ముఖ్య పదవికి నియమింపబడగలరని తెలుస్తున్నది.

బీజింగ్‌లో జరిగిన మొదటి విడత చర్చల ఫలితం పట్ల సంతృప్తి అనేవారు ఎవరూ లేకపోయినా ఇరుపక్షాలవారు ఈ చర్చలు కొనసాగించాలని ఉభయదేశాలూ నిర్ణయించాయి.

బీజింగ్ చర్చలలో వ్యక్తమైన అభిప్రాయాలను విదేశాంగశాఖ ప్రస్తుతం పరిశీలిస్తున్నది. రెండవ విడత చర్చల తేదీల నిమిత్తం ఉభయదేశాలూ త్వరలో సంప్రతింపుకోనున్నాయి. [illegible]

బీజింగ్ చర్చల అనంతరం విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఒక ప్రకటన చేస్తూ సరిహద్దు సమస్యపై అభిప్రాయభేదాలు కొనసాగినా చర్చలు పరస్పర అవగాహనకు తోడ్పడగలవని, అనేక చర్చలు జరుగుటమె ఒకటి అనుకూల పర్యవసానమే అన్నారు. చైనా ఉపాధ్యక్షుడు శ్రీ డెంగ్ జియావోపింగ్ కూడ చర్చలు చాల అనుకూల వాతావరణంలో జరిగాయని అంటూ దీనిని వ్యాఖ్యానించారు.

శ్రీ నరసింహారావు ఈ సంవత్సరాంతంలోగా చైనా సందర్శించగలరని తెలుస్తున్నది.

బీజింగ్ చర్చల వివరాలు అధికారికంగా అందుబాటులో కాకపోయినా సరిహద్దు సమస్యకు యిన్నీ పుచ్చుకునే పద్ధతిలో ఒక సమగ్ర పరిష్కారాన్ని కుదుర్చుకోవాలనే అభిప్రాయాన్ని చైనా వ్యక్తం చేసిందని తెలుస్తున్నది. అయితే భారత్ యిందుకు సుముఖంగా లేదు.

ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని చైనాకు ఇచ్చి వారి నుండి భూంచీ లోయను తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని శ్రీ నరసింహారావు పార్లమెంటుకు తెలియచేశారు.

యు.పి. ముఖ్యమంత్రికి వాజ్‌పేయి హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 10 :

సాధువుల్ హత్యాకాండ చేయక కుట్ర ఉన్నదేనేనిదీ నిరూపించాలనీ, శిక్ష జరిగేలాగా ఈ ఆరోపణను ఉపసంహరించుకుంటూ జనవరి 30వ తేదీలోగా క్షమాపణ కోరుకోవాలని భారతీయ జనతాపార్టీ ముఖ్యమంత్రిని కోరింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి యిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పై విధంగా చేయని పక్షంలో బి. జె. పి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన జరుపగలదని హెచ్చరించారు.

సాధువుల్‌లో తాము ఇచ్చిన పదమూడు రాజకీయతీర్మానమే, ఆందోళన జరిపితే ప్రతిపక్షాలన్నిటి సహకారం గైకొంటామనీ, త్వరలో దేవరి, పాడుపూర్‌లో ఒక ఐక్య సమావేశం జరుపగలమనీ, దీనిలో కాంగ్రెసు [ఐ]లో సహా వివిధ పార్టీల వారిని రాజకీయ రంగాన అప్పీలింపగలమనీ శ్రీ వాజ్‌పేయి తెలిపారు.

హరిజనుల సమస్యలను రాజకీయాలకు ప్రక్కకు పెట్టి పరిష్కరించడానికి వివిధ వర్గాల సహకారంతో ప్రయత్నించడానికి సమావేశం జరపాల్సిన అవసరం ఉందనీ, ఉత్తరప్రదేశ్‌లో హరిజనులకు, బందిపోటు దొంగలకు ఇరుగుపొరుగు కొట్టాలు ప్రమాదకరమని ఆయన అన్నారు.

ఇంతవరకు జరిగిన మాటా తగాదాలు రాష్ట్రప్రభుత్వం శీఘ్ర ప్రత్యేక బారీ [illegible] అని అలా చేయకపోతే హైకోర్టు [illegible] న్యాయమూర్తి అధ్యక్షతన కమిటీ నొకదాన్ని ఏర్పాటు చేసి వి. జి. పి. ధర్యాప్తు జరపిస్తుందని ఆయన తెలిపారు.

ఇటీవల లతీఫుర్, వైజీపురాలలో జరుపురు విద్యార్థులను పట్టి చేసిన వారు బందిపోటు దొంగలలో మాటా తగాదాలో తాము పరిశీలించామని అయితే [illegible]

అన్ని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుల్లో ఉగాది నుండి తెలుగు వాడకం

విశాఖపట్నం, జనవరి 10 :

వచ్చే ఉగాది నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లా మున్సిఫ్ కోర్టులు కార్యకలాపాలూ తెలుగులోనే సాగేలాగా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందనీ, ఆ ఆదేశాలను అన్ని కోర్టులకూ చేరవేయడం జరుగుతుందనీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ జనరల్ పి. నారాయణరెడ్డి పత్రికల వారికి తెలియచేశారు.

అన్ని జిల్లా మున్సిఫ్ కోర్టులలోనూ క్రిమినల్ కేసులలో తీర్పులు 1981 నవంబరు 1 నుండి తెలుగులోనే వ్రాయాలని అధికార భాషా సంఘం అధ్యక్షుడు డా. సి. నారాయణరెడ్డి పత్రికల వారికి తెలియచేశారు.

అన్ని జిల్లా కోర్టులలోనూ తెలుగు వాడకం అమలు జరుగుతూ ఉన్నదనీ, గుంటూరు, కృష్ణా జిల్లాలలో చాల మంది న్యాయవాదులు తెలుగులో వాదిస్తున్నారనీ ఆయన చెప్పారు.

ఎక్కువ కోర్టులలో తెలుగు వాడకం అమలు జరుగుతూ ఉన్నదనీ, ఇంకా కొన్ని కోర్టులు మాత్రమే ఆంగ్లంలో నడుస్తున్నాయనీ ఆయన చెప్పారు.

ఆ కోర్టులలోనూ తెలుగు వాడకం అమలు జరిగేటట్లు చూడ గలమని శ్రీ నారాయణరెడ్డి అన్నారు.

జిల్లా కలెక్టర్లు, ఎస్. పి.లు, డివిజనల్ మేజిస్ట్రేట్లు, ఆఫీసు సూపరింటెండెంట్‌లు సమస్యగల జిల్లా పరిషత్ సిబ్బంది ప్రయోజనం నిమిత్తం జనవరి 18నుండి హైదరాబాద్‌లో తెలుగు వాడకానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడగలదని ఆయన చెప్పారు. ఇలా శిక్షణ పొందిన సిబ్బంది జిల్లాలోని మిగిలిన సిబ్బందికి మరలా శిక్షణను అందిస్తారని ఆయన చెప్పారు.

సచివాలయం స్థాయిలో జి. ఎ. టి అధికారులకు కూడ అటువంటి శిక్షణ యివ్వడం జరుగుతుందని శ్రీ నారాయణ రెడ్డి చెప్పారు.

అస్సాంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఇందిరా కాంగ్రెస్ సన్నాహాలు

న్యూఢిల్లీ, జనవరి 10:

అస్సాంలో కాంగ్రెస్ [ఐ] ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి కృషి జరుగుతున్నది. అందుకు నాందిగా అస్సాం కాంగ్రెస్ [ఐ] శాసనసభ పక్షనాయకులుగా శ్రీమతి అన్వరా తైమూర్ స్థానే కొత్త నాయకుని ఎన్నుకుంటున్నారు.

కొత్త నాయకుడు కేంద్ర కాంగ్రెస్ [ఐ] 120 మంది సభ్యులు కల రాష్ట్ర శాసనసభ అధిక సంఖ్యాకులు మద్దతునిస్తే మంత్రివర్గం ఏర్పడుతుంది. శ్రీమతి తైమూర్ స్థానే కొత్త నాయకుని మహాజేర్ఖాకుంగ్ లిగ్రి కేబిన్ చంద్రగగోయ్ సేరం సూచించబడుతున్నారు. సోమవారం గౌహతిలో జరిగే రాష్ట్ర కాంగ్రెస్ [ఐ] శాసనసభా పక్ష సమావేశంలో అధికార కొత్త నాయకునిగా ఎన్నుకోబడవచ్చును.

ఈ ఎన్నికను జరిపించే కార్యభారాన్ని కేంద్ర అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. డి. తివారీకి అప్పగించారు. నాయకత్వమార్పు సమస్యపై చర్చించేందుకు పార్టీ ఎం. ఎల్. ఏ. లతో అభిప్రాయాలను తెలుసుకునేందుకు శ్రీమతి గాంధీ [illegible] ఆయనను అరాష్ట్రానికి పంపారు. శాసనసభలో మెజారిటీ మద్దతును సంపాదించగలరో కొత్త నాయకుడు కుదిని ఎన్నుకోవడం అవసరం అనిపించని సభ్యులు సీనియారిటీ వరిష్ఠుడైనట్లు శ్రీ తివారీ శ్రీమతి గాంధీకి తెలియచేశారు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే అది రాష్ట్రంలో పరిస్థితి చక్కబడటానికి పనిచేయడంపై పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నది.

కాంగ్రెస్ [ఐ] శాసనసభాపక్షం తన బలాన్ని 62కి పెంచుకోగలనని అంచనా వేస్తున్నది.

అస్సాం ప్రభుత్వ ఏర్పాటుకు సాంఘిక సంకేతం హాస్టళ్ల తనిఖీకి సంచార దళాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జనవరి 10

సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లను తనిఖీ చేసేందుకు అధికారులు, అధికారులతో కూడిన ఒక సంచార దళాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ కోనేరు రంగారావు వెల్లడించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 2800 మంది జనం, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన హాస్టళ్లు ఉన్నాయనీ, వీటిలో 3 లక్షల పైగా విద్యార్థులు ఉన్నారని ఆయన చెప్పారు.

హాస్టళ్లలో ప్రవేశాలను గమనించేందుకు అవసరమైతే తనిఖీ చేసే అవకాశం కూడా ఇవ్వాలని జిల్లాస్థాయిలో సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆయన చెప్పారు. ఈ సంఘాలలో శాసనసభ్యులు, సాంఘిక కార్యకర్తలు, [illegible] కాలాలు ఉంటారు.

హాస్టళ్లలో విద్యార్థులకు వెచ్చ బోర్డింగ్ అలవెన్సు, లెడ్జింగ్ అలవెన్సులు నెల నుండి పెంచేగా చేస్తున్నామన్నారు.

శాఖలో తీవ్రమార్పు

వచ్చేనెల్లో సమావేశాలు, పౌర సంబంధాలలో పనిచేస్తున్న అధికారులకు 20వ తేదీ సాంఘిక సంక్షేమంలో సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారులుగా పదోన్నతి పొందిన శ్రీరంగారావు ఆంధ్రపత్రికకు తెలిపారు. గతంలో ఇదే శాఖలో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పనిచేసి, సమావేశానికి వెళ్లిన సుమారు 170 మంది తనకు 20వ తేదీన సాంఘిక సంక్షేమ శాఖలోకి వస్తారు.

సాంఘిక సంక్షేమశాఖలో సీనియర్ సహాయ సంచాలకులు, [illegible] సంచాలకులు, [illegible] కార్యదర్శులు, [illegible] 160 మందికి [illegible] అధికారులుగా [illegible] నిర్ణయించామని మంత్రి [illegible] 60 మంది గ్రేడ—2 [illegible] గ్రేడ—1గా [illegible] శాఖలో పనిచేసే వీరికి [illegible] లేదా వచ్చే నెల మొదటివారం [illegible] సమావేశాన్ని శ్వేతపత్రంగా [illegible] స్తారు.

ఈ నియామకాలు పూర్తయిన [illegible] ప్రతి [illegible] సాంఘిక సంక్షేమ [illegible] [illegible] నిర్ణయించి [illegible] గాలు మంజూరు [illegible] కొన్ని జిల్లాలు [illegible] నియమిస్తామని [illegible]

భారత్ బంద్ పాటించవద్దు: కార్మికులకు మంత్రి విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 10:

ప్రభుత్వరంగ, బి. ఎస్. టి. యు. సి యేతర కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 19వ తేదీన "భారత్ బంద్" కు ఇచ్చిన పిలుపునకు పాటించవద్దని రాష్ట్ర కార్మిక శాఖామంత్రి శ్రీ జి. వెంకటస్వామి కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఈ బంద్ పిలుపులో కార్మికుల సమస్యలు గానీ, వారి ఆర్థిక సమస్యలు గానీ లేవనీ, కేవలం రాజకీయ దురుద్దేశాలు మాత్రమే ఉన్నాయని శ్రీ వెంకటస్వామి ఆదివారం ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో వివరించారు.

బంద్‌వల్ల రాష్ట్రంలో నెలకొన్న పారిశ్రామిక శాంతి దెబ్బ తింటుందనీ, అభివృద్ధి తగ్గిపోతుందనీ, పారిశ్రామిక ప్రగతి కుంటుపడుతుందనీ, కార్మికులు ఆర్థిక పరంగా నష్టపోతారనీ ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న చక్కటి పారిశ్రామిక సంబంధాలను పరిరక్షించవలసిందిగా ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కార్మిక సమస్యలు లేకుండా [illegible] ఉంటే పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద క్రమ శిక్షణా చర్యలు తీసుకోవలసి వస్తుందని కార్మిక సంఘాల నిర్వాహకులు [illegible] కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు [illegible] విధులలో [illegible] [illegible] కార్మికులు [illegible] నిర్వహించారు.

పాకిస్థాన్ ఫైనల్స్‌కు చేరిక

బాంబాయి, జనవరి 10:

ఇకరోడ జరుగుతున్న ప్రపంచ కప్ హాకీ పోటీలలో పాకిస్థాన్ జట్టు, నెదర్లాండ్ జట్టుపై 4—2 గోలుతేడాతో విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకుంది.

145 లక్షల టన్నుల క్రూడాయిలు దిగుమతి

న్యూఢిల్లీ, జనవరి 10:

ఈ సంవత్సరం 1982లో మొత్తం చమురు దిగుమతులను ఏర్పాట్లు దాదాపుపూర్తి చేసుకున్నది.

ఈ రోజుకో నుండి 35లక్షల టన్నుల ఇరాన్‌నుండి 33 లక్షల టన్నులు, సౌదీఅరేబియా నుండి 26.5 లక్షల టన్నులు రష్యా నుండి 25 లక్షల టన్నులు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌నుండి 10 లక్షల టన్నులు, నైజీరియా, నైజ్యలా నుండి ఒక్కొక్క 5 లక్షల టన్నులు దిగుమతి చేసుకుంటుంది. ఇందుకు అవసరాలపై సంప్రదింపులు జరిగింది.

ఈ ఏడాది చమురు దిగుమతులు 145 లక్షల టన్నులు ఉంటాయని అనుకుంటున్నారు. ఇది 1981 లోని దిగుమతులకన్నా 20 లక్షల టన్నులు తక్కువ.

భారత్ బంద్ వాటించవద్దు: కార్మికులకు మంత్రి విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 10:

ప్రభుత్వరంగ, బి. ఎస్. టి. యు. సి యేతర కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 19వ తేదీన "భారత్ బంద్" కు ఇచ్చిన పిలుపునకు పాటించవద్దని రాష్ట్ర కార్మిక శాఖామంత్రి శ్రీ జి. వెంకటస్వామి కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఈ బంద్ పిలుపులో కార్మికుల సమస్యలు గానీ, వారి ఆర్థిక సమస్యలు గానీ లేవనీ, కేవలం రాజకీయ దురుద్దేశాలు మాత్రమే ఉన్నాయని శ్రీ వెంకటస్వామి ఆదివారం ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో వివరించారు.

బంద్‌వల్ల రాష్ట్రంలో నెలకొన్న పారిశ్రామిక శాంతి దెబ్బ తింటుందనీ, అభివృద్ధి తగ్గిపోతుందనీ, పారిశ్రామిక ప్రగతి కుంటుపడుతుందనీ, కార్మికులు ఆర్థిక పరంగా నష్టపోతారనీ ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న చక్కటి పారిశ్రామిక సంబంధాలను పరిరక్షించవలసిందిగా ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కార్మిక సమస్యలు లేకుండా [illegible] ఉంటే పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద క్రమ శిక్షణా చర్యలు తీసుకోవలసి వస్తుందని కార్మిక సంఘాల నిర్వాహకులు [illegible] కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు [illegible] విధులలో [illegible] [illegible] కార్మికులు [illegible] నిర్వహించారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం. 1/1982 తేది : 6—1—1982

ఈ క్రింది పనులకొరకు 28—1—1982 వరకు ఉ. 11 గం. లవరకు సీలువేసిన టెండర్లు యీ క్రింది వంతకందారునిచే కోరబడుచున్నవి.

పని యొక్క వివరణ	సమర్పించవలసిన విలువ ధరావతు సొమ్ము	
	రు.	రు.
నవత్‌నగర్ గూడ్సు కాంప్లెక్స్: నవత్‌నగర్ గూడ్సు కాంప్లెక్స్ నందు రోడ్లకు బిటర్‌మిన్ కార్పెట్ వీర్పాటు చేయుట.	10,00,000	20,000

టెండర్లు ఆయా కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. పై టెండరు ఫారముల సెట్టు ఒకటికి రు. 10లను చెల్లించి తేది: 27—1—82 వారు సా. 5 గం. వరకును, లేదా రు. 15 లను చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాదు, డివిజనల్ కేషియర్ విజయవాడ, ఎస్. సి. రైల్వే, సికింద్రాబాద్, విజయవాడ, హుబ్లీ మరియు గుంతకల్ వారికిగాని, లేదా దక్షిణమధ్య రైల్వే మీటరుగల ఏదేని స్టేషన్ మాస్టరునకు చెల్లించి పొందిన లోపుపరచీదారులు టెండరు ఫారములు సరఫరా చేయువారి సంతకాలతో కోరు దరఖాస్తులతో పాటుగా దాఖలుపర్చి తేది : 20—1—82 వరకు పోస్టు ద్వారా పొందవచ్చును. ఆయా కార్యాలయములకు సరాసరి పంపు చెల్లింపులు అంగీకరించబడవు. ఆయా సొమ్ము ఎట్టి పరిస్థితులు యందును తిరిగి యివ్వబడదు. ధరావత్తు సొమ్మును తేది 27—1—1982 నాడు మ. 2.30 గం. ముందుగా చెల్లించవలెను. టెండర్లు తేది 28—1—1982 నాడు ఉ. 11.30 గం. లకు తెరువబడును.

(ఇం) చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)

PUB/422/81—82 ఎస్. సి. రైల్వే, సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ కార్యాలయము

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్
పబ్లిక్ హెల్త్ లేబొరేటరీస్ & పూడ్ [హెల్త్] అథారిటి
నారాయణగూడ, హైదరాబాద్—29

నెం. 10/24/81—82 తేది 2—1—1982.

నోటిఫికేషన్

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబరేటరీస్ & పూడ్ [హెల్త్] అథారిటి నారాయణగూడ, హైదరాబాదులకు పరికరములు సప్లయి చేయుటకు టెండరు నోటీసు.

1. ఈ క్రింది వివరములు సప్లయి చేయుటకు విశ్లిష్ట ఫారంలో టెండర్లు డూప్లికేటులో కోరబడుచున్నవి.

1. లేబొరేటరీ మెషిన్

అనిశ్చితకాల పనుల ఉపయోగార్థం హెచ్‌డ్యూటీ, బెల్ట్‌గ్రేడ్ ప్రిసిషన్ లేత్‌మెషీను పూర్తిగా అన్ని ఉపకరణములతో. స్టాండర్డ్ ఉపకరణములు మరియు ఇతర ఉపకరణముల వివరాలు మరియు వాటి రేట్లు స్పష్టంగా తెలియచేయగలరు. టెండర్లు దాఖలుపరచునప్పుడు వీటి యొక్క కేటలాగ్ మరియు పూర్తిగా తెలియచేయగలరు. మంచి కండిషన్‌లో పనిచేయుచున్న మెషీన్ ఎలక్ట్రికల్ పరికరాలు కలిగి వుండి, ఇప్పుడది కలుగజేయకుండా సప్లయి ఇవ్వబడై వుండాలి.

2. లైట్ డ్యూటీ డ్రిల్లింగ్ మెషీన్, నిలువుగా మరియు అడ్డంగా స్టాండులతో పాటు | విడదీయబడు పిలుకర్రనుబట్టి వుండాలి, సైజు : 1/8" నుండి 1"

3. డ్రిల్లింగ్ మెషీన్ పోర్టబుల్ లైట్ డ్యూటీ 1/8" నుండి 1/2" వరకు కెపాసిటీ.

4. పోర్టబుల్ ఎలక్ట్రిక్ స్ప్రేయింగ్ యూనిట్ పూర్తిగా పెయింట్స్ మరియు వార్నిష్‌ల స్ప్రేయింగ్ కొరకు నాజిల్ మరియు ఇతర ఉపకరణములతో పాటు

5. పోర్టబుల్ స్ప్రే గన్ టూల్ కిట్ కెపాసిటీ [గ్రావిటి ఫీడ్] పూర్తిగా, పాట్ మరియు నాజిల్‌తో పాటు

6. పోర్టబుల్ స్ప్రే గన్ టూల్ కిట్ కెపాసిటీ [సక్షన్ ఫీడ్] పూర్తిగా, పాట్ మరియు నాజిల్‌తో పాటు

7. బ్యాలెన్సర్లు, ఆటోక్లేవ్స్ మరియు డ్రమ్స్ వగైరాలను వెల్డింగ్ ప్రెషర్ టెస్టు పరీక్షించుటకు హైడ్రాలిక్ టెస్టింగ్ పంప్.

వర్క్ వెల్డింగ్ ట్రాన్స్ ఫార్మర్

15 కెవిఎ, 0—300 యాంప్స్, ఆయిల్ కూల్డ్, 3 ఫేజ్ 440 వోల్టు వెల్డింగ్ వోల్టేజి—32 వోల్టులు.

టెండర్లు చేరుటకు ఆఖరు తేది : 20—1—1982 సా. 4 గం. వరకు.

II. నిర్ణీత టెండరు ఫారములు మరియు నియమనిబంధనలకుగాను వాటి ఖరీదు క్రింది రు. 15 [పదిహేనురూపాయలు మాత్రమే] నుండి రు. 0.70 పైసలు అమ్మకపు పన్ను నగదుగా లేదా డైరక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీస్ & పూడ్ (హెల్త్) అథారిటి, నారాయణగూడ, హైదరాబాద్ పేర్న డ్రాఫ్టు లేదా చలాను / మనియార్డరు ద్వారా చెల్లించి ది. 18—1—1982 నాడు సా. 4 గం. లకు లోపల అంతకుముందుగా ఏ పనికి సంబంధించినదైనా ఆఫీసు వెళ్లో పొందవచ్చును.

III. టెండరు ఫారంఖరీదు మరియు అమ్మకం పన్నులను విడివిడిగా లెక్కించి క్రింద విధంగా చెల్లించవలెను.

1. ప్రభుత్వ లావాదేవీలు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ లేదా ఏదైనా లేదా వాటి బ్రాంచీలలో గాని లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రెజరీ లేదా సబ్ ట్రెజరీలో ఈ క్రింద హెడ్ ఆఫ్ అకౌంటు క్రింద జమకట్టవలెను.

"082 Public Health Sanitation and water Supply other receipts (3)"

and

Sales Tax Rs. 0—70np. (Rupees Nil and Paise Seventy only)

040 Sales Tax B. other receipts cost of sales tax on Tender forms.

బస్తీలు రాష్ట్రంకు వెలుపల వున్న టెండరుదారులు టెండరు ఖరీదు మరియు పోలీసు అమ్మకపు పన్నును ప్రభుత్వ లావాదేవీలు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము [వరువు సిరాలో (వారువలెను) కు జమకట్టవలెను.

లేదా

డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబరేటరీస్ మరియు పూడ్ [హెల్త్] అథారిటి, నారాయణగూడ, హైదరాబాద్ పేర్న బ్యాంకు డ్రాఫ్టు ద్వారా గాని లేదా మనియార్డరు ద్వారా గాని చెల్లించవలెను.

— పై విధంగా చెల్లించిన సొమ్ము ఎటి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

డర్లు డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ పూడ్ [హెల్త్] అథారిటి, నారాయణగూడ, హైదరాబాద్‌లో తేది 1982 సా. 4 గం. వరకు అందుకొనబడి ది. 21—1—1982 నాడు సా. 4 గం. కు టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

సొమ్ము క్రింద రు. 2,000 చెల్లిస్తూ, ఇందుకు సంబంధించిన వివరాలు టెండరులో జతపర్చి పంపవలెను.

(సం) డైరెక్టర్

33/C2/Advt/82

Published for Nageswara Rao Estates Private Ltd. S. Nageswara Rao at the Andhra Patrika Press, Hyderabad-29. Editor: S. Radha Krishna. Phones: 36992, 35867

శ్రీశైలంలో లక్ష దీపారాధన పథకం

శ్రీశైలం, జనవరి 10: శ్రీశైలం క్షేత్రంలో కార్తీక మాసంలో సోమవారాలలో, మాఘశివరాత్రి రోజున లక్షదీపాలు వెలిగించే పథకాన్ని ప్రవేశపెట్టడానికి శాశ్వతంగా నూరుదీపాలు వెలిగించడానికి రు. 116 లు చెల్లించేపథకాన్ని శ్రీశైలం దేవస్థాన పాలకవర్గం ఆమోదించింది. సమావేశానికి శ్రీ పైడి లక్ష్మయ్య అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎం. శివన్న, వి. పాను మంతరావు, వి. వి. రావన్న పంతులు ఎ. వి. కామణయ్య, దివ్వెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీఘ్రదర్శనలో ఆరువదలచిన స్వర్ణకలశాలకు ముల్లు (నతి) శృంగేరి జగద్గురువులతో సంప్రతించి విగ్రహింపదలచారు.

డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారికి రు. 40 వేలవరకుగల పనుల మంజూరుచేసే అధికారం ఇవ్వాలని కోరారు.

కల్యాణ మండపానికి రు. 5 లక్షల నిధుల మంజూరు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానంను కోరుతూ తీర్మానించారు. (కం)



ఉయ్యాల్లో పాప అగ్నికి ఆహుతి

పెద్దకాలి, జనవరి 10: ఇటీవల సమీపాన ఉన్న జగన్నాథపురంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఉయ్యాల్లో నిద్రపోతున్న ఒక ఎనిమిది నెలల పాప అగ్నికి ఆహుతై మరణించింది. కిరోసిన్‌పట్టం పిట్టయ్య అనే వారి కుమార్తె ఈ పాప.

అగ్నిప్రమాదంలో హరిజనులకు, తదితర దుర్బల వర్గాలకు చెందిన 11 ఇండ్లు కాలిపోయాయి.

అగ్నిమాపకయంత్రం వచ్చి అగ్నిని ఆదుపు చేసింది. పెద్దకాలి తాసిల్దారు శ్రీ పి. సత్య నారాయణ ఆ కుటుంబాలవారికి ఉచితంగా వస్త్రాలు, బియ్యం సరఫరా చేసి, ఒక్కొక్క కుటుంబానికి రు. 150 లు మంజూరు చేశారు.

పెద్దకాలి సాహిత్య సాంస్కృతిక సమాజం అధ్యక్షులు శ్రీ ఆర్. పద్మనాభరావు శ్రీ పిట్టయ్యకు వస్త్రములు, రు. 50 లు యిచ్చారు. సం

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

రాగవం— సుందరుడు 35, అలంకార్, శావీ, శోభన.
అనురాగదేవత — తారకరామ, విజయ, అంజలి, శ్రీదేవి, కోదండ, సత్యం, విఠల్.
నాయుడుగారబ్బాయి — [ప్రభాత్ 70, చిత్రాంజ.
జయసుధ — దేవి 70, పరదేశి, రాధాకల్యాణం — సుందరుడు 70.
కొండవీట సింహం — కిశోర్, రాజేశ్వర్
నట్టాటికి కళ్ళులేవు — సంధ్య 70
కిరాయి రవుడీలు — శాంతి, అజంతా
మురళీనాగంగులు — సంగం
యుగంధర్ — సంధ్య 35
సర్కస్‌రాముడు — బసంత్
అల్లుడుగారు జిందాబాద్ — సుభాష్
అంతంకాదిది ఆరంభం — సర్తకి
మహాపురుషుడు — [illegible]
వారాలబ్బాయి — నోబుల్
ప్రేమాభిషేకం — శేషమహల్
రంగూన్ రవుడీ — సాగర్
మాయదారి అల్లుడు — విజయలక్ష్మి
సత్యభామ — ప్రసన్న కళామందిర్
చిలిపి మొగుడు — రాధిక

హిందీ:

బెస్ట్ — నవ్య, వెంకటేశ, ఆశా, గోకుల్, ప్రశాంత్, శ్రీరమణ
పరమాత్మ — వెంకటరమణ, అశోక్, సుధా 35, మనోహర్, స్కైలైన్
జ్వాలాముఖి — సరగి, లావాలస — సంతోష్ 70
ఆపిస్తా ఆపిస్తా — ఫర్‌హిన్ 70
ఏకహి భూల్ — రామకృష్ణ 35
పీస్ట్ ఫీస్ట్ — రామకృష్ణ 70
మేరే ఆవాజ్ సునో — విక్రాంతి
బ్లాక్ మెయిల్ — లత
ఏక్‌దూజే కేలియే — రాయల్
కర్మయోగి — రీగల్
యారానా — మహేశ్వరి 70
దాసి — జయప్రద
కాలియా — దిలీప్‌కుమార్, ఆనంది, సుధా, డీలక్స్, రాజా
రామ్ థియేటర్:
మిస్టర్ నట్వర్‌లాల్ — అలంకార్
నశీబ్ — సత్య
హంసేబడ్‌కర్‌కాన్ — కల్పన, జియా ప్రేమ్
రాజీ — మినర్వా
జీనకీ రాహ — పద్మావతి—35
పాడేజా — కమల్.
మోరే — నూరజ
అమర్ అక్బర్ ఆంతోనీ — అంబా 70

ఇంగ్లీషు:

హోమ్‌మన్ — లిబర్టీ
ది బ్లాక్ లగూన్ — పరదేశ్వర్
ఎస్కేప్ ఫ్రం ఆల్ కట్రాజ్—అమరావతి
పిరన్‌హా — దేవి
మూన్‌రేకర్ — నటరాజ
రైవల్స్ — శ్రీనివాస
రైడర్ ఆన్ ది రెయిన్— ప్లాజా
లారెల్ అండ్ హార్డీ ల్యాంగ్ 20— స్టర్లింగ్
ది ఎంప్లాయర్ స్ట్రేంజర్స్ బ క్— సంగీత
ది డర్టీ డజన్ — సుందర
రాబిన్ — మహిన్
సమ్మర్ ఆఫ్ 42 — ప్రభాత్—35

మలయాళం:

ఒరువనకుంజు — శ్రీలింక్.

ఉదయం సినిమాలు

తెలుగు:

రాధాకల్యాణం — అమరావతి, అంజలి.
చిలిపి మొగుడు — దేవి70.
జయసుధ — లత.
కొత్తకోడలు — రాజేశ్వర్
తిక్కశంకరయ్య — సుభాష్
అభినందన — సంగం
మధుసంగీతం — సుందర్ 70
సప్తపది — రాజా డీలక్స్
మంగమ్మ శపథం — వెంకటేశ్
పక్కింటి అమ్మాయి (తెలంగి)—శ్రీనివాస
సావిత్రి — సంధ్య 70, చిత్రాంజ.
నివిష్టర్ సావిత్రి — పారడైజ్
ఇద్దరు మహానుభావులు — కల్పన
భక్తరామదాసు — బారాజి
జగత్‌జెట్టీలు — మీరా
కొత్తపేటరౌడీ — బసంత్
సామ్రాట్ కడిదిసోకడిది — [ప్రభా 70
మొనగాడొస్తున్నాడు జాగ్రత్త—కిశోర్.
బస్తీమేసవాల్ — విక్రాంతి
నోములపంట — అజంతా
యశోదకృష్ణ — మహేశ్వరి..
సీతాకోకచిలుక — అ బ 70
మహాపురుషుడు — వెంకటరమణ
నేనేమొనగాణ్ణి — పద్మావతి

హిందీ:

మేరేఆవాజసునో — మంజు
జియాతోఐసేజియా—రాయల్, ఆనంద్ 36 చాంగ్‌లేన్ — సంగీత్ (1.45)
పాయల్ కి ఝంకార్ — దిలీప్ షాడ్, సంగీత్ (11.45 కు)
కలియుగ్ — ప్రశాంత్
ఇన్‌స్పెక్టర్ రాజ — నటరాజ
అర్మాన్ — నవ్య.
మార్నింగ్ ఇలోసజనా —సంతోష్ 70.
ఆంఖియోంకేజరోకేసే — [ప్రభాత్35

ఇంగ్లీషు:

క్రామర్ వర్సస్ క్రామర్ — పరదేశ్వరి

మళయాళం:

ఒరువనకుంజు — లిబర్టీ

తంతి-తపాలా శాఖ

సివిల్ విభాగం

చిక్కడపల్లి, హైదరాబాద్—500020 వద్ద స్టీర్స్—కం—ఆఫీసు నందలి రెండవ అంతస్తును సర్వీసులతో నూతన నిర్మించుటకు గాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి అండ్ టి సివిల్ డివిజన్ నం—1— 3.4.847, బర్కత్‌పురా, హైదరాబాదు—500027 (ఏ. పి) వారిచే తేది 27—1—82 నాడు సా. 3 గం. వరకు సీలు వేసిన అలాటుం రేటు టెండర్లు కోరుచున్నారు. అంచనా ఖరీదు రు. 1,11,914 ధరావతు రూ. 2798 కాలపరిమితి: 6 నెలలు. టెండరుఖరీదు రు. 31.20 అర్హులైన వారిని అనుమతిపొందిన కాంట్రాక్టరు బదిలీపరి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు మరియు జాబితాలోనున్నట్లు మరియు గడువులో యిచ్చు వంటి వసులుచేసే వుద్యోగుల అనుభవం సర్టిఫికేటు దాఖలుపర్చి పొందవచ్చును.

టెండరు అదే రోజు సా. 3.30 గంలకు తెరువబడును. టెండరు ఫారములు 25—1—82 నాడు సా. 3 గం. వరకు పొందవచ్చును. ధరావత్తు లేని టెండర్లు తిరస్కరింపబడును.

బంగారుపాళ్యంలో సారస్వతసంఘ సమావేశం

బంగారుపాళ్యం, జనవరి 10: చిత్తూరుజిల్లా బంగారుపాళ్యంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో సారస్వత సంఘం సమావేశం జరిగింది. కళాశాల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. బి. సుబ్బరాయరాజా సభకు అధ్యక్షత వహించగా శ్రీ సి. వి. సుబ్బన్న ముఖ్యాతిథిగా వచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. సూరయ్య అవధానిని సభికులకు పరిచయం చేశారు.

శ్రీ సుబ్బన్న మాట్లాడుతూ అవధాన ప్రక్రియకు జ్ఞాపకశక్తి మూలమని, మెదడు టేపురికార్డర్ లాగా పనిచేస్తుందన్నారు. అల్లసాని పెద్దన్న, నంది తిమ్మన కవులలోని కొన్ని విశిష్ట ఘట్టములను వివరించారు. శ్రీ సుబ్బరాయరాజా అవధానికి జ్ఞాపకాలు వస్త్రి కళాశాల విద్యార్థి యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. ప్రభాకర్ వందనసమర్పణ చేశారు.

నోటీసు

ఇందుమూలముగా నగర ప్రజలకు తెలియజేయడమేమనగా నేను ఎం. వి. ఫణి ని: ర్యాల ఇంటి యజమానినుండి ఇంట నెం. 17—7—205/1 గల ఇంటిని, యజమాని పేరు యస్. నీలయ్య S/o పుల్యాల సైదు నాగ బాబులి. యాఖుత్‌పురానుండి నేను (ఫణి) కొనాలనియజమానికి అడ్వాన్స్ కొంతనాను అందుకుగాను ఎగరిగై సఫిర్యాద్ ఉన్నదో నన్ను 2వారాలలో కలవగలరు. లేకుంటే మా పూచి లేదు.

అడ్రస్ :
యం. ఎ. ఫణి
ఇంటి నెం. 18—8—675/4
ఈదు బజార్
అవులియాబాగ్—
హైదరాబాద్ (ఆం. ప్ర.)

మ. రా. శ్రీ నందికొట్కూరు
డి. మ్సు. కోర్టులో
OS 1/81
ఆంధ్ర బ్యాంకు నందికొట్కూరు
బ్రాంచి మేనేజరు —వాది
1) పోయ చిన్నపుహుశేనప్ప S/o శేషు సాహెబ్, జిల్లెలపాడు, ఆలంపూరు (తా) 2) అబ్దుల్లాఖాన్ S/o యిబ్రహీంఖాన్ ఆలంపూరు, 3) బి. శేషిరెడ్డి S/o నాగి రెడ్డి, జిల్లెల్లపాడు 4) చోరం బూశప్ప S/o నాగప్ప జిల్లెల్లపాడు కర్నూలు (తా)
—ప్రతివాదులు

పై వెంబరులో ప్రతివాదులు చెల్లించవలసిన బాకీ వసూలు నిమిత్తం వారిపై కోర్టులో దావా దాఖలుచేసియుంటి వారు సదరు విషయంను గురించి 4 గురు ప్రతివాదులకు తెలియజేయుటకు గాను 19—1—82 వ తేదీ వాయిదా వున్నది. కాన సదరు ప్రతివాదులకు ఆక్షేపణ లున్నచో పై కోర్టులో పై తేదీ ఉదయం 10 గం. లకు ఖుద్దుగాగని, వకీలు ద్వారా గాని తెల్పుకోవచును. లేనిచో వీరి పరోక్షములో తీర్మానించబడును.

ఎన్. రామకృష్ణయ్య బి.ఎ.బి.ఎల్.
వాది లరపు అడ్వొకేటు, నందికొట్కూరు.
వాయిదా: —19.1.82

ఏజంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక, మరియు బాలతులను వారి స్వంతి బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
బెల్లంపల్లి	అదిలాబాదు
చాగలమర్రి	కడప
బి కొత్తపేట	చిత్తూరు
సోలాపూరు	సోలాపూరు

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రపత్రిక

శ్రీ పైండా వెంకన్న రామకృష్ణయ్యగార్ల స్వతము, ద్రాక్షారామం భూముల అమ్మకపు బహిరంగ వేలం ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురము తాలూకా, ద్రాక్షారామము గ్రామములో గల శ్రీ పైండా వెంకన్న రామకృష్ణయ్యగార్ల స్వతములు తాలూకాకు, ఆర్యావటము గ్రామములో ఉన్న ఈ దిగువ షెడ్యూలులోనివి, 5ప్లాటులుగా ది. 10—2—1982 బుధవారము మధ్యాహ్నం 2 గంటలకు ఆర్యావటము గ్రామములో ఉన్న శ్రీ సీతారామస్వామి దేవస్థానము దిగువ శ్రీ కాకినాడ దేవాదాయ ధర్మాదాయశాఖ ఉప కమిషనరువారి సమక్షమున అమ్మకము బహిరంగ వేలములో జరుపబడును.

సదరు వేలములో పాల్గొనదలచినవారు పాటశాలమందు రూ. 500 లు రొక్కం ప్రతి ప్లాటునకు ధరావతుకట్టి పాటలో పాల్గొనవలెను. వేలం నిరతులు మరియు ఇతర వివరములు సదరు స్వతము వంశపారంపర్య మేనేజింగ్ ధర్మకర్త, బుద్ధవరపువారివీధి, కాకినాడలో ఉన్నవారి కార్యాలయము పనివేయు వేళలలో తెలుసుకొనగలరు.

షెడ్యూలు

వ. నెం.	భూములు ఉన్న గ్రామం పేరు, తాలూకా, జిల్లా	పాత స.నెం.	కొత్త స.నెం.	విస్తీర్ణము యు.నెం.	మెరక లేక పల్లం	ప్లాటు నెంబరు
1.	ఆర్యావటము కాకినాడ తాలూకా, తూ.గో.జిల్లా.	119/1	109	5—25	పల్లము	1
2.	—డిటో—	61	62	7—13	పల్లము	2
3.	—డిటో—	75/2 బి/2	87	1—42	పల్లము	3
4.	—డిటో—	79	77/1	1—50	పల్లము	4
5.	—డిటో—	56/1 56/2	55/2 55.2	0—10 0—15	మామిడి తోపు	5

బుద్ధవరపువారివీధి, కాకినాడ, తేదీ. 2—1—1982. (సం) పైండా శ్రీరామకృష్ణమూర్తి, వంశపారంపర్య మేనేజింగ్ ధర్మకర్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — ప్రజాపనుల (రహదారులు & భవనములు) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము [ఆర్ & బి, నేషనల్ హైవేస్ సర్కిల్, హైదరాబాద్-500481

చిట్ టెండరు నోటీసు నెం. 8/81—82 తేదీ 28-12-1981

ఈ క్రింద పనులు చేయుటకు ప్రతి పని కెదురుగా తెల్పిన తరగతిలో రిజిస్టరైనట్టి కాంట్రాక్టర్లు & పేరుగాంచిన సంస్థలు మరియు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్. హెచ్. సర్కిల్, హైదరాబాదు వారిచే అనుమతి పొందిన కాంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ [ఆర్ అండ్ బి] ఎస్. హెచ్. సర్కిల్, హైదరాబాదు వారిచే విదుపరిచబడి ఏదైనా లధికారిచే తీసుకొనబడును. లధికారం పొందిన టెండరుదారులు తమ సీలు వేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎస్. హెచ్. సర్కిల్, హైదరాబాదు కార్యాలయంలో ఉంచబడవుని టెండరు పెట్టే 19—2—82 వ తేదీ మ. 3 గం. కు లేక అంతకు ముందుగా రాబడువర్చవలెను. సదరు టెండర్లు అదే దినమున మ. 3—30 గం. లకు హాజరు కాగల టెండరుదారుల లేదా వారి అధికార ఏజంట్ల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	పనిపేరు	పని సుమారు విలువ	కాంట్రాక్టు స్వభావం	టెండర్లు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి	ధరావతు సొమ్ము: టెండరు తో అంటగా విలువలో 1½% సొమ్ముకు చలాను లేదా క్రాస్ చేయబడినడిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను	అగ్రిమెంటు సమయం సమయంలో కాంట్రాక్టు విలువలో 1 శాతం సొమ్ముకు సమానమైన మొత్తాన్ని జమకట్టవలెను	టెండరు & దరిమిలా సెక్యూరిటి డిపాజిట్‌ల మొత్తం	పని పూర్తి గడువు	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకం పన్నుతో చేరి	ధరావత్తు సొమ్ము మరియు టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఏ. ఇ. ఇ. (ఆర్ & బి) కి జమకట్టవలసిన తేది	టెండరు షెడ్యూళ్లకు ధరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది	టెండర్ షెడ్యూళ్లు జారీచేయు బడు తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1.	ఎస్. హెచ్ 41—బహదూర్‌పూర్ పట్టణ భాగంనకు చెందిన హైదరాబాద్ సెక్షను పైన కి.మీ. 441.6 నుండి 440.5 వరకు మధ్యనగల లంచు (Central verge) తో పాటుగా ప్రస్తుతం గల బ్యారేజి పై నాలుగు లేన్లకు వెడల్పు చేయుట.	రు. 6.5 లక్షలు	ఎల్. ఎస్.	II & అపై తరగతి	రు. 9,750	రు. 6,500	బిల్లుల నుండి 7½% రాబట్టు కొనబడును.	6 నెలలు	రు. 104.50	ఇ. ఇ. ఆర్. & బి. ఎస్. హెచ్. డివిజన్ హైదరాబాద్	6.2.82	11.2.82 నుండి 15.2.82

1. టెండరు డాక్యుమెంట్ల నమూనాలు యీ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటుక్రింద: ప్రభుత్వ ఖజానాలందుగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందుగాని వాట బ్రాంచీలయందు పైన చెప్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ [ఆర్ అండ్ బి] సివిల్ హైవేస్ డివిజన్ వారిపేర్న జమకట్టవలెను. లేదా పైన చెప్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేర్న యేదైన షెడ్యూలు బ్యాంకునందు డిమాండు డ్రాఫ్టును పొంది, సదరు చలాను లేదా డిమాండు డ్రాఫ్టును టెండరు షెడ్యూళ్లకై పంపు ధరఖాస్తునకు సరియైన విధంగా ఎండార్సుచేసి పంపవలెను. రొక్కము లేదా చెక్కులు అంగీకరించబడవు.

హెడ్ ఆఫ్ అకౌంట్:— 882 Cash remittances and adjustments between officers rendering accounts the same Account General—P.W. Remittance III Other Remittances (b) items adjustable by PW Account towards cost of tender documents.

3. టెండరు షెడ్యూళ్లకై పంపు ప్రతి ధరఖాస్తుతోపాటు పైన తెలిపిన తరగతిలో రిజిస్టర్డు కాంట్రాక్టరుగా రిజిస్టరైన నిదర్శనమును జతపర్చి పంపవలెను.

4. స్టాంపులు మరియు స్పెసిఫికేషన్లలోగల టెండరు డాక్యుమెంట్లు ఈ క్రింది సంతకందారు వికార్యాలయమునందు పైన తెలిపిన తేదీలయందు కార్యాలయము పని చేయు వేళలలో పొందవచ్చును.

5. ధరావత్తు సొమ్మును ఈ క్రింద తెలిపిన హెడ్ ఆఫ్ అకౌంటుకు పైన తెలిపినవిధంగా సివిల్ హైవేస్ డివిజను యొక్క ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానందుగాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పరిధిలోని రాష్ట్ర ట్రెజరీ లేదా సబ్ ట్రెజరీలందుగాని సరియైన విధంగా చెల్లించబడిన చలానుద్వారాగాని, లేదా ధరావత్తు డిపాజిటు క్రింద పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర్న చెల్లించబడుటకు ఏదైనా షెడ్యూల్డు బ్యాంకునందు పొందిన డిమాండు డ్రాఫ్టునుగాని టెండరుతోపాటు పంపవలెను. రొక్కము లంగీకరించబడవు.

హెడ్ ఆఫ్ అకౌంట్:— 'K' and advances (b) deposits not bearing interest 884 Civil Deposits, amount towards EMD"

6. పైన తెలిపిన తేదీల తరువాత అందుకొనబడు దరఖాస్తులు గమనించబడవు.

7. టెండర్లు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు షెడ్యూళ్లు ఖరీదు క్రింద అందుకొనబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులయందును తిరిగి చెల్లించబడదు లేదా టెండరు వారి పిలుపులకు లేదా ఇతర జనులకు సరఫరాచేయబడదు.

8. టెండరు షెడ్యూళ్లయందు సూచించిన విధంగా ధరావత్తు సొమ్ము ఉపయోగపడు విధంగా లేకుండా అందుకొనబడు టెండర్లను అనర్హంగా తిరస్కరించబడును.

9. ఏవైనా అవాంతర పరిస్థితులలో టెండర్లు అందుకొనబడుటకు నిర్ణయించిన తేదీనాడు కార్యాలయం మూసివేయబడినట్లయితే టెండర్లు తదనంతర పని రోజులలో నిర్ణీత వేళలో అందుకొనబడును.

10. టెండరు షెడ్యూలుకు ఆసక్తిగల యితర రాష్ట్రాలయందు గల టెండరుదారుల ధరావత్తు సొమ్ము పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్న ఏదైన షెడ్యూల్డు బ్యాంకులనుండి లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానైనగాని క్రింద చెప్పిన డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను.

11. ఏ కారణం తెలుపకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు హక్కును సూపరింటెండింగ్ ఇంజనీరు ఎస్. హెచ్. సర్కిల్, హైదరాబాదువారు అట్టిపెట్టుకొని వున్నారు.

12. పైన చెప్పిన ధరావత్తు సొమ్ము తాత్కాలికమైనది. అవసరమైన సందర్భంలో బప్పుడం కుదురుపర్చుకొను సమయంలో అదనపు ధరావత్తు సొమ్ము టెండరుదారుడు చెల్లించవలసి వుంటుంది.

(సం) ఎస్. ఎన్. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి) ఎస్. హెచ్. సర్కిల్, హైదరాబాద్.

DIPR No. 29/C2/Advt/82

గాక్ పట్ల భారత్ వైఖరి: విబంధ విధానానికి మరో నిదర్శనం

న్యూఢిల్లీ, జనవరి 9 :

పాకిస్తాన్ పట్ల భారత్ అవలంబిస్తున్న వైఖరి, ఆ దేశంతో సంబంధాలు మెరుగు పరచుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల విబంధ విధానానికి భారత్ కట్టుబడి ఉన్నదనడానికి మరొక ఉదాహరణ అని విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెల్పారు.

అయన కాంగ్రెస్ (ఐ) కార్యవర్గ సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితిపై ప్రసంగిస్తూ పాకిస్తాన్ అధ్యక్షునైన జియాఉల్ హక్ సేకరించడం, పాకిస్తాన్ నిరస్త్రీకరణ సంధి వివాదం అమెరికా ప్రపంచ వ్యాప్తంగా అమలుపరిస్తున్న వ్యూహంలో ఒక భాగమని తాము భావిస్తున్నట్టు చెప్పారు.

తాము పాకిస్తాన్ సందర్శించినప్పుడు భారత్ పట్ల, అచటి ప్రజలలో ఎంతో సుహృద్భావం గమనించినట్టు మంత్రి తెల్పారు.

తాము పాకిస్తాన్ నుండి ఇలా రాగానే అమెరికా అదేనాటి ఎమ్—16 విమానాలు నష్టం చేస్తున్నట్టు ప్రకటన వెలువడటం వివాదకరమని అయన తెలియచేశారు.

పాకిస్తాన్ పట్ల భారత విధానాన్ని కొన్ని ప్రతిపక్షాలు విమర్శించడం పట్ల అయన విచారాన్ని తెలియచ్చారు. ఈ వైఖరి దేశానికి వ్యతిరేకమైనదని తాము భావిస్తున్నట్లు అయన చెప్పారు.

కొలంబోలో తాము జరపబోయు చర్చలను గురించి మాట్లాడుతూ శ్రీలంక సార్వభౌమత్వం, లేదా భారతీయ సంబంధిత శ్రీలంక నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే తాను అక్కడికి వెళ్తానని అయన తెల్పారు.

బంగ్లాదేశ్‌తో సంబంధాలు సాధారణ స్థితిలోనే ఉన్నట్టు తెలియజేశారు.

చైనాతో సంబంధాల గురించి మాట్లాడుతూ ఆదేశంతో చర్చల సంప్రదింపులు సాగుతున్నాయని చెప్పారు. ఉభయ దేశాలు సామరస్య, స్నేహభావాలను ఇతోధికంగా కనబరిచే తగు సమయం కోసం మనం ఎదురు చూడాలని శ్రీ నరసింహారావు సూచించారు.

అమెరికాలో సంబంధాలు మెరుగవుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంలో అయన కాన్ కున్‌లో అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్‌తో జరిపిన స్నేహపూర్వకమైన చర్చల గురించి ప్రస్తావించారు.

నిరాయుధీకరణ చర్చలు కొనసాగింపు

జెనీవా, జనవరి 10 :

నిరాయుధీకరణపై జరిగే చర్చలు సాగించే సోవియట్ మరియు అమెరికన్ ప్రతినిధులు తమ మారుమటి సమావేశం ఈనెల 12న జరపాలని నిశ్చయించారు. ఐరోపా ప్రజలకు సంబంధించిన కీలకమైనవి అంశాలతోపాటు ఐరోపాఖండం భద్రత గురించి కూడా చర్చిస్తారు. గట్టి పట్టుదలతో చర్చలు సాగిస్తారా, అనుకూల ఫలితాలు సాధించగలరా, అనే విషయం రాజకీయవేత్తలు ప్రస్తావిస్తున్నారు.

అస్త్ర క్రొత్తరకం మీడియం రేంజి ఆయుధాలను అధునికీకరణ చేయడంగాని, వాటిని ఎక్కడలేనంత సిద్ధంగా వుంచడం గాని జరుగరాదన్న ప్రతిపాదనచేసింది. దీనిని అమెరికా అమోదించే దొరణిలో తన మీడియం రేంజి అస్త్రాలలో కన్నిటిని తగ్గించడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. అస్త్రాకు ఇటువంటి ఆయుధాలు 975 యూనిట్లవరకు వున్నాయి. నాటో అధినంలో 986 రకాల ఆయుధాలు వున్నాయి.

రాయలసీమనుండి నుండలికి ముగ్గురి పోటీ

నంద్యాల, జనవరి 10:

రాయలసీమ పడమర ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసనమండలికి జరిగే ఎన్నికలలో ముగ్గురు పోటీ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య అభ్యర్థిగా అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం కు చెందిన శ్రీ రాంచంద్రారెడ్డి, వెంకటరాయుడు, ఉపాధ్యాయ పరిషత్ తరఫున కడపజిల్లాకు చెందిన శ్రీ సి. భుజంగరావు, స్వతంత్ర అభ్యర్థిగా కడపకు చెందిన శ్రీ జయరాజాచారి పోటీచేస్తున్నారు.

గత ఎన్నికలలో కూడా వీరు ముగ్గురే పోటీ పడ్డారు. అపుడు శ్రీ భుజంగరావు ఎన్నికయ్యారు. అయితే ఈసారి ఎన్నికలు అంత సులభంగా వుండబోవనియూ అభ్యర్థుల సంఘాల నాయకులు చెబుతున్నారు.

శ్రీ వెంకటరాయుడు కర్నూలు జిల్లా అనంతపురం జిల్లాలో పర్యటించి ఎన్నికల ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. మిగతా ఇద్దరు అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఇంకా ఆరంభించలేదని తెలిసింది.

శ్రీ వెంకటరాయుడు గెలుపుకోసం నంద్యాల నమితి ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. వి. లక్ష్మీరెడ్డి, నంద్యాలశాఖ అధ్యక్షుడు శ్రీ జె. ఇ. ఆర్. ఓడ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. లోక్‌ప్రసాద్ గట్టిగా కృషి చేస్తున్నారు.

ఆర్.ఎం.ఎస్.ల సమస్యల పరిష్కారం

హైదరాబాదు, జనవరి 10 :

ఆంధ్రప్రదేశ్ సర్కిల్ రైల్వేమెయిల్ సర్వీసు సిబ్బంది ప్రతినిధులు వి. ఎం. జి. నికలుసుకుని ఆర్. ఎం. ఎస్. ల సమస్యలగురించి చర్చించారు.

ఆర్. ఎం. ఎస్. లకు సంబంధించిన సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కార మయ్యాయి.

యూరియా అక్రమ రవాణా: 4 గురి అరెస్టు

కాకినాడ, జనవరి 10:

రు.17 వేల విలువచేసే యూరియా బస్తాలను తీసుకవెళుతున్నట్లేలెంపడవలను పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా అరెస్టు చేసిన నలుగురిని జుడీషియల్ కస్టడీకి పంపారు.

సింగరేణి కాలరీస్ గుమాస్తాల సంఘం తాత్కాలిక బెలంపల్లిలో జనరల్ మేనేజరు ఆఫీసు ఎదుట యీ నెల 1వ తేదీనుంచి రాత్రి నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. 6వ రోజైన ఈ సంఘానికి చెందిన స్త్రీలు కూడా యీ దీక్షలో పాల్గొన్నారు. స్త్రీలు నిరాహారదీక్షలో పాల్గొనడం సింగరేణి చరిత్రలో యిదే ప్రథమం.

గుమాస్తాల కోర్కెలు తీర్చకపోతే సింగరేణి గనుల్లో పని నిలిచిపోయే ప్రమాదం

హైదరాబాదు, జనవరి 10:

సింగరేణి బొగ్గు గనులలో పనిచేస్తున్న గుమాస్తాలు వేల మంది గుమాస్తాల న్యాయ సమ్మతమైన కోర్కెలను యాజమాన్య అమోదించకపోతే మొత్తం సింగరేణి బొగ్గు గనులలో పని నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని ఆదిలాబాద్ కాలరీస్ సంఘాల శ్రీ చుంబు లక్ష్మయ్య, శ్రీ టి. సమ్మయ్య హెచ్చరించారు.

గనులలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం దృష్టికి ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు గుమాస్తా సిబ్బంది గత డిసెంబరు 26 నుండి 31 వరకు నల్లబడ్డాలు ధరించి నిరసన జరిపారని జనవరి ఒకటవ తారీఖు నుండి కొత్తగూడెం, రామగుండం, బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతాలలో పనిచేసే వందలాది గుమాస్తాలు దీక్షలు జరుపుతున్నారని, ఈ ఇద్దరు కాలరీ సంఘాల నాయకులు పత్రికా గోష్ఠిలో తెలియజేశారు. గుమాస్తాలు గనులలో పనిచేసే మొత్తం 65 వేలమంది కార్మికుల వ్యవహారాలను చూస్తూ ఉంటారనీ, వీరు ఒక్కరోజు పూర్తిగా సమ్మె చేస్తే సంస్థకు సుమారు రూ.10 లక్షల నష్టం వస్తుందని వారు తెలిపారు.

ఈ ఇద్దరు కాలరీ సంఘాల నాయకులు శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి అంజయ్యను కలిసి, గుమాస్తాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

సింగరేణి గనులలో పనిచేసే గుమాస్తాలకు కోల్ ఇండియా సంస్థవారు అమలు పరుస్తున్న ప్రమోషన్ విధానాన్ని ఇరవై నియమాలను అమలు పరచాలనీ, ఎడతెగని కోర్కెలను గుమాస్తాలు కోరుకున్నారు.

మొత్తం 26 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు.

సింగరేణి కాలరీస్‌లో పనిచేసే అందరు గుమాస్తాలు కూడా సింగరేణి కాలరీస్, క్లరికల్ సంఘం లో మాత్రమే సభ్యులని ఇది ఒక స్వతంత్ర సంఘమనియ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ టి. రాయప్ప తెలిపారు. గుమాస్తాల డిమాండ్లను ఇతర కార్మిక సంఘాలూ సమర్థిస్తున్నారని యాజమాన్యం కటువుగా వ్యవహరిస్తే పరిణామాలు చాలా ప్రమాదకరంగా ఉంటాయి వారు హెచ్చరించారు. (హి.స)

— : o : —

పాలనా సౌకర్యానికి 6 వ్యవసాయ మండలాల ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 10:

వ్యవసాయ ఉత్పత్తి, విస్తరణ సర్వీసులలో, పనులు సమర్థవంతంగా నిర్వహించడానికి పాలనా, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని మొత్తం రాష్ట్రాన్ని 6 వ్యవసాయ పాలనా మండలాలుగా విభజించింది. ఈ కార్యాలయాలకు ఒక్కొక్క దానికి జాయింట్ డైరక్టరులు అధిపతులుగా ఉంటారు. 1. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం — కేంద్రం విశాఖపట్నం. 2. తూర్పు గోదావరిజిల్లాలు, కృష్ణా — కేంద్రం ఏలూరు. 3. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు — కేంద్రం ఒంగోలు, 4. చిత్తూరు, కడప, అనంతపురంజిల్లాలు — కేంద్రం కడప. 5. ఆదిలాబాదు, కరీంనగర్ వరంగల్లు, ఖమ్మం జిల్లాలు, కేంద్రం — కరీంనగర్. 6. నిజామాబాదు, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ రంగారెడ్డి హైదరాబాదు — కేంద్రం హైదరాబాదు.

